వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 31 జనవరి 2023

ప్రజలకు పోలీస్‌లు భరోసా ఇవ్వాలి

- జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

రాయచోటి.జనవరి30 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలోని పోలీస్‌లు పరంగా ఉన్న సమస్యలును మేమున్నామని భరోసా ప్రజలకు ఇవ్వాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పోలీస్‌లను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి విచ్చేసిన బాధితులను వారి సమస్యలను సానుకూలంగా విని వారి సమస్యకు పరిష్కారం సంబందిత అధికారులతో మాట్లాడడం జరిగింది. పోలీస్‌లు పరంగా ప్రజలకు ఎక్కడ సమస్యలున్నా తమ దృష్టికి తేవాలన్నారు. చట్టపరిధిలోని సమస్యలును వెంటనే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ముఖ్యంగా భూ వివాదాలకు సంబందించి కోర్టులో ఉన్న వాటిని పోలీస్‌లు ఎక్కడ తలదూర్చవద్దని అన్నారు. 35 పిర్యాదులు ప్రజల నుంచి వచ్చినట్లు ఎస్పి తెలిపారు.

గాంధీజి మార్గం అనుసరణీయం : జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.జనవరి30 ప్రభాతవార్త

జాతిపి మహాత్మగాంధీ చూపిన మార్గాన్ని మనమందరం అనుసరించాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమీపంలోని మహాత్మగాంధీ విగ్రహానికి జిల్లాకలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ, కలెక్టరేట్ ఏవో బాలక్రిష్ణలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యానికి పోరాడిన గొప్ప వ్యక్తి గాంధీజి అన్నారు. నవభారత నిర్మాణానికి గాంధీ మహాత్ముడు భోదనలే మార్గదర్శనీమని అన్నారు. సత్యం, అహింసా గాంధీజీ నమ్మే సిద్దాంతాలయితే, సహాయ నిరాకరణ, సత్యాగ్రహం ఆయన ఆయుధాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి, కలెక్టరేట్‌లోని అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో ప్రగతి పథంలో పయనిస్తున్న వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాలు

ఇన్‌చార్జి మంత్రి అదిమూలపు సురేష్, జడ్పిచైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి, కలెక్టర్లు విజయ్‌రామరాజు, గిరిషా పిఎస్

వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల ఉమ్మడి జడ్పి సర్వసభ్య సమావేశం

కడప, జనవరి 31 ప్రభాతవార్త :

కడప, జనవరి 30 : జిల్లాను అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించేందుకు , ప్రజలకు అన్ని విధాలుగా మేలు చేకూర్చే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేస్తున్నారని.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి, వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ విజయ్ రామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్‌లు సంయుక్తంగా పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో.. జెడ్పి చైర్మన్ ఆకేపాటి అమరనాథ రెడ్డి అధ్యక్షతన వైఎస్ఆర్, అన్నమయ్య ఉమ్మడి జిల్లాల జడ్పి సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ సర్వసభ్య సమావేశానికి వైఎస్ఆర్ జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు, అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష, జేసీ సీఎం సాయికాంత్ వర్మ, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా హాజరు కాగా జిల్లా ఇంచార్జి మంత్రి ఆది మూలపు సురేష్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ ,జడ్పీ సీఈవో సుధాకర్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ మండలి సలహాదారు ఇరగం రెడ్డి తిరుపాల్ రెడ్డి జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం ప్రారంభంలో తొలుత జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా వైయస్సార్ జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా, రూపొందించడానికి జిల్లా ప్రజా పరిషత్ ద్వారా కృషి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ప్రజా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తూ జిల్లా అన్ని రంగాలలో సర్వతోముఖాభివృద్ధి సాధించి ప్రగతిపథంలో పయనించేలా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. అంతేకాకుండా.. ఇటీవల ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో శాఖల వారీగా అన్ని రకాల అభివృద్ధి పథకాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా ఉమ్మడి జిల్లాల పరిషత్ పరిధిలో అన్ని రకాలుగా అభివృద్ధి కార్యాచరణ జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అనేక పథకాలను ప్రజల చెంతకు చేర్చడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు బాధ్యతతో, కార్యదీక్షతో, చిత్త శుద్ధితో పనిచేయాలని కోరారు. అలాగే జెడ్పి సర్వ సభ్య సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం అధిక వర్షాలతో దెబ్బతిన్న వేంపల్లి, వీరపనాయిన పల్లి, ఖాజీపేట, చక్రాయపేట మండలాల్లో అధికంగా నష్టపోయిన ఉల్లి రైతులకు రూ.1.83 కోట్లు పరిహారం ఇచ్చి అన్ని విధాలుగా ఆదుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, చొరవ చూపిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఇంచార్జి మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడు తూ పెండింగ్ బిల్లులను రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి అందరికి త్వరితగతిన చెల్లించేలా చూస్తామన్నారు. అలాగే ప్రధానంగా వైయస్సార్ పశు బీమా పథకం కింద జిల్లాలో చనిపోయిన పశువుల నష్ట పరిహారం అందించేందుకు రైతన్నలకు చేదోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ పథకం ద్వారా ఎస్ఎల్ఏ సమయం నిర్దేశిస్తూ 15 రోజులు లోపల నష్టపరిహారం అందించేలా చెల్లించేలా చూస్తామన్నారు. దీనికోసం కార్పస్ నిధిని కూడా కేటాయించడం జరుగుతుందన్నారు అలాగే ప్రభుత్వం సంక్షేమ పథకాల్లో అధికారులతో పాటు గ్రామా, మండల,జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేసి ప్రభుత్వ పథకాలను అందించాలని సూచించారు. ఈ సర్వసభ్య సమావేశం నుంచి యాక్షన్ టేకింగ్ రిపోర్ట్‌తో వచ్చే సర్వసభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు. ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కడప జిల్లాకు ప్రత్యేక స్థానం ఉందని అన్ని రంగాల్లో మన జిల్లాను మెరుగ్గా అభివృద్ధి చేసే దిశగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. రముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆర్థిక గడ్డు పరిస్థితుల్లోనూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రతి ఒక్కరికి అందించారన్నారు. సర్వసభ్య సమావేశంలో లేవనెత్తిన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అవి సాధించే దిశగా కృషి చేస్తామని తెలిపారు జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి వై ఎస్సార్ జిల్లాను రాష్ట్రంలో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని కోరారు. సమావేశంలో అజెండాలో అంశాలను, సభ్యులు లేవనెత్తిన అంశాలను నమోదుచేసిన సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని జెడ్పి చైర్మన్ సర్వ సభ్య సమావేశంలో తీర్మానించారు.2022-23 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రాజంపేట,పులివెందుల,కడప మండలాల్లో మొత్తం 22 వివిధ రకాల పనులకు దాదాపుగా రూ 28 కోట్లతో ఆమోదించడానికి సర్వ సభ్య సభలో ప్రవేశపెట్టారు.అలాగే జెడ్పిటిసీ లు అడిగిన కొన్ని అంశాలను ప్రభుత్వానికి నివేదించేందుకు.. సభాముఖంగా ఆమోదం తెలుపుతూ ముసాయిదాను విడుదల చేయడమైనది. అంతకుముందు 75 వ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు పూలనాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశానికి వైఎస్ఆర్, అన్నమయ్య జిల్లాల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

అసైన్మెంట్ భూములు గుర్తింపు వేగంగా పూర్తి చేయాలి

రీసర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా చేయాలి

రాయచోటి.జనవరి30 ప్రభాతవార్త

రాయచోటి డివిజన్‌లో వారంలోగా ప్రభుత్వ అసైన్‌మెంట్ భూములు గుర్తింపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తహశీల్దార్‌లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని మిని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ డివిజన్‌లోని రామాపురం, గాలివీడు మండాలలో భూములు గుర్తింపు ప్రగతి బాగుందని, సంబేపల్లి, లక్కిరెడ్డిపల్లి మండలాలు భూములు గుర్తింపు ఫైల్స్ రూపొందించే ప్రక్రియ ప్రగతిలో వెనుకబడి ఉన్నారని, త్వరితగతిన గుర్తింపు ప్రక్రియను పూర్తిచేసి సచివాలయానికి సమర్పించాలని ఆయా తహశీలా ర్దర్‌లను ఆదేశించారు. ప్రభుత్వ భూమి ఒక్క సెంటు కూడా అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాలని తహశీల్దార్‌ల కు ఉద్బోదించారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా, సర్వే నంబర్‌లవారిగా ప్రభుత్వ భూమిని గుర్తించి నివేదిక పంపాలన్నారు. ఇప్పటికే రిసర్వే పూర్తయిన గ్రామాలలో ఎదుర్కొన్న సమస్యలు ఇబ్బందులపై దృష్టి పెట్టి మరింత మెరుగ్గా రీ సర్వే పనిని త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పా రు. రీ సరే వ్ గ్రామాలలో ప్రజలకు సమాచారం తెలియడానికి ముందస్తుగా ప్రచారం చేయాలని, రీసర్వే బృందం ఒకటి రెండు రోజులు ఆ గ్రామంలోనే ఉండాలన్నారు. జిల్లాలో స్మశాన వాటికలు లేని ఎస్సీ, ఎస్టీ కాలనీలకు వెంటనే స్మశా న వాటికలు ఏర్పాటు స్థలాన్ని గుర్తించాలన్నారు. ఆమోదిం చబడిన స్మశాన వాటికల సర్వే నంబర్ లను ఆన్‌లైన్ చేసి మండలాల వారిగా అడంగల్ కాపీని జిల్లా కేంద్రానికి పం పించాలని చెప్పారు. అనంతరం క్లరి కల్ కరెక్షన్ ఆఫ్ మా డ్యూల్స్ డిజిటల్ సిగ్నేచర్ ప్రగతిపై సమీక్షించి పలు సూచ నలు జారీ చేశారు. ఈ సమీక్ష సమా వేశంలో డిఆర్‌వో సత్య నారాయణ, రాయచోటి ఆర్డీవో రంగ స్వామి, సర్వే అండ్ ల్యాండ్

జగనన్న చేదోడు పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోండి

-జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాయచోటి. జనవరి30 ప్రభాతవార్త

జగనన్న చేదోడు పథకం మూడో ఏడాది కింద అన్నమయ్య జిల్లాలోని 12551 మంది లబ్దిదారుల ఖాతాలలోకి 125510000 రూపాయలు జమ చేశామని జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న చేదోడు పథకం ద్వారా రజకులు నాయిబ్రాహ్మణులు, టైలర్లుకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న వారికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లబ్దిదారులు తమ ఆదాయ వనరులును పెంచడానికి ఇతర నిత్యావసర కొనుగోలు కోసం ఆర్థిక సాయాన్ని ఉపయోగించుకోవలన్నారు. ఇది వారి పెట్టుబడి అవసరాలను తీర్చడానికి కూడా సహాయపడు తుందన్నారు. అనంతరం జగనన్న చేదోడు పథకం సంబందించి మూడో ఏడాదికి సంబందించి మెగా చెక్కును జేసి చేతులు మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ బీసి వెల్ఫేర్ ఆఫిసర్ సందప్ప, విఎస్ డబ్లూ ఎస్ ఏవో మనోహర్‌రాజు, మార్కెట్ యార్డు చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, దిన్నెపాడు రవిరాజు, కృష్ణయ్య, లబ్దిదారులు

జగన్ పాలన మోదీకి సాగిలపడే పాలన

- ఏపీ అప్పుల ప్రదేశ్‌గా మార్చిన జగన్

వేంపల్లెలో మాట్లాడుతున్న ఏపీసీసీ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

వేంపల్లె, జనవరి 30, ప్రభాతవార్త :

రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ పాలన ప్రధాని నరేంద్రమోదీకి సాగిలపడే పాలన అని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ ఎద్దేవా చేశారు. వేంపల్లెలో సోమవారం ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుమలేష్, కడప జిల్లా అధ్యక్షుడు నీలిశ్రీనివాస్, కదిరి ఇన్‌ఛార్జి శ్రీహరిలతో కలిసి హాథ్ సే హాత్ జోడో అభియాన్ గోడపత్రాలు, కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసేందుకు వేంపల్లెలో పర్యటించినట్లు తెలిపారు. ముఖ్యంగా 90శాతం రాష్ట్ర ప్రజలు రాహుల్‌గాంధీని ప్రధానిగా చూడాలని, రాష్ట్రానికి ప్రత్యేకహోదా సాధించుకోవాలని ఎదురు చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో అశేష అభిమానం ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచారని ఆయన అన్నారు. అయితే ఆయన తనయుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పులివెందుల నియోజకవర్గానికి చెడ్డపేరు తేవడంతో పాటు రాష్ట్రానికి చెడ్డపేరు తీసుకువస్తున్నారన్నారు. పులివెందుల ప్రజలు చాలా మంచివారని, రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందన్నారు. మరోసారి జగన్ గెలిస్తే రాష్ట్రాన్ని అమ్ముకుంటే తప్ప బ్రతికే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధ్రువకుమార్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం శర్మ, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, నరసింహారెడ్డి, ఉత్తన్న, వెంకటేష్, బద్రి రాఘవయ్య, రామయ్య, శివ, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి వ్యాపారుల ఆర్థికవృద్ధే జగనన్న చేదోడు లక్ష్యం

డిఆర్వో గంగాధర్ గౌడ్

కడప, జనవరి 31 ప్రభాతవార్త :

షాపులున్న రజక, నాయీ బ్రాహ్మణ, దర్జీ వృత్తి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధే.. లక్ష్యంగా.. రాష్ట్ర ప్రభుత్వం "జగనన్న చేదోడు" పథకాన్ని అమలు చేస్తోందని డిఆర్వో గంగాధర గౌడ్ పేర్కొన్నారు. సోమవారం పల్నాడు జిల్లా వినుకొండ బహిరంగ సభ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మూడవ విడత "జగనన్న చేదోడు" లబ్ది మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి... రూ.10 వేల మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ విసి హాలు నుండి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి డా.వి. బ్రహ్మయ్య లతోపాటు.. రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్ పర్సన్ జి.రమణమ్మ, హజ్ కమిటీ చైర్మన్ గౌస్ లాజమ్, దేవంగా కార్పొరేషన్ డైరెక్టర్ జి. నాగలక్ష్మి, ఆరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ డి.ఉమా మహేశ్వరి, ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ మురళీధర్, తొగటవీర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చౌడం రవీంద్రలు హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనంతరం స్థానిక విసి హాలులో.. "జగనన్న చేదోడు" పథకం ద్వారా జిల్లా వ్యాప్తంగా.. షాపులున్న 16,577ల మంది నాయీ బ్రాహ్మణ, రజక, టైలర్ల కుటుంబాలకు రెండవ విడతగా మంజూరయిన రూ.16,57,70,000 ల మెగా చెక్కును గౌరవ అతిథులతో కలిసి.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర గౌడ్, బీసీ కార్పొరేషన్ ఈడి లు లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్వో గంగాధర గౌడ్ మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి చివరి వ్యక్తికి కూడా "జగనన్న చేదోడు" పథకం ద్వారా లబ్ది చేకూరలన్నదే ముఖ్యమంత్రి ఉద్దేశ్యం అన్నారు. జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి డా. వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ 2022-23 ఆర్థిక సంవత్సరానికి "జగనన్న చేదోడు" పథకం మూడవ విడత సాయం ద్వారా.. జిల్లాలో షాపులు ఉన్న 16,577 మంది టైలర్లు, రజకులు, నాయి బ్రాహ్మణుల కుటుంబాలు లబ్ది పొందాయన్నారు. వీరిలో 4,226 మంది టైలర్లకు రూ.4.22కోట్లు, 10,315 మంది రజకులకు రూ.10.31కోట్లు, 2,036 మంది నాయీ బ్రాహ్మణులకు రూ 2.03కోట్లు.. మొత్తం కలిపి రూ.16.57 కోట్ల సాయం అందిందన్నారు. ఇందుకోసం వాలంటీర్ల ద్వారా ఇంటింటి సర్వే చేయించి పార్టీలకతీతంగా అర్హులైన నాయీబ్రాహ్మణులు, రజకులు, టైలర్లను లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఏవైనా ఇబ్బందులు కారణంగా ప్రస్తుతం లబ్ది పొందలేని వారు ఉంటే.. సచివాలయ వాలంటీర్ల ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకోవచ్చని, సంబందిత వివరాల కోసం జిల్లా బీసీ సంక్షేమ శాఖ కార్యాలయంలో కూడా సంప్రదించవచ్చని బ్రహ్మయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కార్పొరేషన్, బిసి సంక్షేమ శాఖ అధికారులు, సచివాలయ సిబ్బంది నాయీబ్రాహ్మ ణులు, రజకులు, టైలర్లను పాల్గొన్నారు.

మిష్టరీ వీడిన హత్య కేసు

మహిళను హత్య చేసిన విటుడు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పీ

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

ఒప్పుకున్న సొమ్ము కంటే ఎక్కువ సొమ్ము తీసుకోవడంతో ప్రశ్నించినందుకు విటుడిని చెంప చెల్లుమనిపించిన ఓ మహిళ హత్యకు గురైన సంఘటనను మన్నూరు పోలీసులు ఛేదించారు. రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో వెల్లడించిన మేరకు వివరాలిలా ఉన్నాయి. అనంతపురం జిల్లా కదిరి మండలం బత్తిరేపల్లె గ్రామానికి చెందిన సాకే కళావతి వ్యభిచారమే జీవనాధారంగా చేసుకొని జీవనం సాగిస్తోంది. ఇటీవల కడప నగరంలో కొంతకాలం గడిపింది. ఇటీవలే రాజంపేటకు చేరుకొంది. వెంకటరాజంపేట సమీపంలోని పెట్రోల్‌బంకు వద్ద కర్ణాటక రాష్ట్రానికి చెందిన మంజునాథ గుర్‌విస్ అనే లారీడ్రైవర్‌తో 300 రూపాయలకు వ్యభిచారం చేసేందుకు ఒప్పందం చేసుకొంది. ఈ మేరకు డ్రైవర్ 500 ఇచ్చి చిల్లర అడిగాడు. కళావతి డబ్బు వెనక్కు ఇవ్వకపోవడమేగాకుండా చెంపపై చెల్లుమనిపించింది. దీంతో ఆగ్రహించిన డ్రైవర్ మంజునాథ ఆవేశంతో కళావతి గొంతునులిమి హత్య చేశాడు. ఈ సంఘటన ఈనెల 24న జరిగింది. ఈ మేరకు మన్నూరు ఎస్ఐ బత్సవత్సలం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. హత్య ఛేదించేందుకు హెడ్‌కానిస్టేబుల్ నందకుమార్, కానిస్టేబుల్ అంజిరెడ్డి, చంద్రమోహన్‌లతో కలిసి కేసు దర్యాప్తుకు రంగంలోకి దిగారు. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని అదుపులోకి తీసుకొని లారీ, చరవాణి స్వాధీనం చేసుకొని సోమవారం కోర్టుకు హాజరుపరిచినట్లు డిఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో రాజంపేట రూరల్ సిఐ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కేవలం వారం రోజుల్లోనే కేసు జయించిన ఎస్ఐ, సిబ్బందిని డిఎస్‌పి అభినందించి రివార్డును అందజేశారు.

లబ్దిదారులకు అర్హతే ప్రామాణికం : ఎమ్మెల్యే

గాలివీడు.జనవరి30 ప్రభాతవార్త

లబ్దిదారులకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని పందికుంట గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. పందికుంట గ్రామంలో ప్రతి ఇంటికి రెండు మూడు పథకాలు అందాయి. ఎమ్మెల్యే ఇంటింటా ఏ పథకం అందాయని అడుగుతుంటే ప్రతి ఇంటా సంక్షేమ పథకాలు అందాయని ప్రజలు సంతోషంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మిట్టపల్లి యధుబూషణ్‌రెడ్డి, అమర్‌నాధరెడ్డి, ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, ఉమాప్రభాకర్‌రెడ్డి, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

సోదరుని హత్య కేసులో అన్నకు జీవిత ఖైదు

యావజ్జీవ ఖైదు పడిన దేశబోయిన చంద్రశేఖర్

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

మద్యానికి బానిసై ప్రతిరోజు తాగి వచ్చి కుటుంబ సభ్యులను వేధిస్తున్నాడని వారించినందుకు వరుసకు సోదరుడినే హత్య చేసిన కేసులో దేశబోయిన చంద్రశేఖర్‌కు జీవిత ఖైదు విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు రాజంపేట మండలం నారపురెడ్డిల్లె గ్రామానికి చెందిన చంద్రశేఖర్ మద్యం సేవించి ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులను తిడుతుండడంతో తమ్ముడు దేశబోయిన సుబ్రమణ్యం వారించారు. 07.06.2019న చంద్రశేఖర్‌ను మందలించాడు. ఇలాగైతే ఇంటిలోనుంచి వెళ్లిపొమ్మని హెచ్చరించారు. ఇంటిలోకి వెళ్లి ఈటెతో రాత్రివేళ సుబ్రమణ్యంను పొడిచాడు. అందుకు అడ్డు తగలిన సుబ్రమణ్యంకు కొడుకు శివరాజును కూడ చంపేందుకు ప్రయత్నించాడు. అయితే చేతులు అడ్డుపెట్టడంతో శివరాజుకు రక్తగాయాలయ్యాయి. ఈ సంఘటనతో చుట్టుపక్కలవారు సంఘటన స్థలానికి చేరుకోవడంతో చంద్రశేఖర్ పారిపోయాడు. ఈ మేరకు అతనిపై హత్య కేసు నమోదు అయ్యింది. అప్పటి మన్నూరు ఎస్ఐ పి.మహేష్ కేసు నమోదు చేశారు. అనంతరం రూరల్ సిఐ నరసింహులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత రాజంపేట 3వ అదనపు జిల్లా జడ్జి ఆర్‌విఎస్ మురళీకృష్ణ సోమవారం దేశబోయిన చంద్రశేఖర్‌ను దోషిగా ప్రకటించి జీవితఖైదును విధించడమేగాకుండా రూ.వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ఈ హత్య కేసులో ప్రాసిక్యూషన్ తరపున ఎపిపి నిజామ్‌జానీ వాదించి ముద్దాయికి శిక్షపడేలా చేశారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి ఎక్కడ...?

మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.జనవరి30 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో ఏ వార్డుకు వెళ్లినా ఏ వీధికి వెళ్లినా ఎక్కడున్నదని అభివృద్ధి అని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలసి రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఒక్క ఛాన్స్ మాయలో పడి మోసపోయి సైకో పాలనలో ఇరుక్కుపోయారని, ఏ ఒక్కరు కూడా సంతోషంగా లేరని అన్నారు. యువత జాబ్ కాలెండర్ పేరుతో మోసపోయారన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ చూసినా చెత్తా చెదారంతోనిండిపోయి దుర్వాసన వెదజల్లుతోందన్నారు. ఎక్కడ చూసినా పందులు స్వైర విహారం చేస్తున్నాయని పట్టించుకునే నాధుడే లేడని ఎద్దేవ చేశారు. సంక్షేమం పేరుతో కుడి చేత్తో ఇచ్చి ఎడమ చేత్తో లాక్కుంటున్నారన్నారు. రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టి చంద్రబాబును గెలిపించుకునే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. విద్య ఉపాధి, ప్రజల సంక్షేమం కల్పించడం ఒక్క చంద్రబాబుకే సాధ్యమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు వైసిపి పాలనలో అన్యాక్రాంతం అవుతోందని రాష్ట్రాన్ని బాగుపర

జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి

మైదుకూరు, జనవరి 30

ప్రభాతవార్త :

జాతిపిత మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా సోమవారం మైదుకూరు అమ్మవారిశాలలో ఆర్యవైశ్య సభ ఆధ్వర్యంలో అధ్యక్షులు సూరిశెట్టి శివ, వెంకట ప్రసాద్ గుప్తా క్యాబినెట్, సభ సభ్యులు గాంధీజీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సూరిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో గాంధీ చేసిన కృషిని కొనియాడారు, మైదుకూరు లో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాలు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో యలవలి హరికిషన్, దొంతు వెంకటసుబ్బయ్య, దరిశా వరహాలు గారి సునీల్, మిట్టా సురేష్, పెండెకంటి సంజీవ్, ఎలిశెట్టి ప్రసాద్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు, మారుతి హరనాథ్, సురేంద్ర, ఆనంద్, శివ పాల్గొన్నారు.

సెమిస్టర్ ఫలితాల్లో గౌతమి విద్యార్థినిల ప్రభంజనం

ప్రొద్దుటూరు, జనవరి 30 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు గౌతమీ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు ఎస్బి టెట్ విజయవాడ పాలిటెక్నిక్ రెండవ సంవత్సరము తృతీయ సెమిస్టర్ ఫలితాలలో గౌతమి విద్యార్థునీలు ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ వై. ప్రకాష్ రావు తెలిపారు. ఈసిఈ విభాగంలో ఎస్.మేఘన 95.6%, ఎన్.బి. చందన 92.8%., ఎన్. సునీత 89.9%. సాధించారని తెలిపారు. ఈఈఈ విభాగంలో జీవన - 87.1%., సంగీత 86.6%., కుళాయమ్మ 86.3% సాధించారని తెలిపారు. మరియు ఈఈఈ విభాగంలో మూడవ సంవత్సరము 5వ సెమిస్టర్ ఫలితాలలో జ్యోతి స్వరూప 90.5%., కె.. శ్వేతా రెడ్డి 88.1%., దేవిశ్రీ 87.9% సాధించారని తెలిపారు. ఈసిఈ విభాగంలో ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్-II లో 100/100 మార్కులు సాధించిన విద్యార్థినులు అనిత, జ్యోత్స్న, ఎలక్ట్రానిక్ సర్క్యూట్స్ -1లో 100/100 మార్కులు సాధించిన విద్యార్థి అనిత అన్నారు. ప్రతిభ కనపరచిన విద్యార్థినులను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, కళాశాల డైరెక్టర్లు నాగూర్, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ జైలూషా, అకడమిక్ అబ్జర్వర్ డాక్టర్ ఉమాకాంతం హెచ్ ఓడిలు విజయలక్ష్మి, విజయమ్మ, అయ్యవారయ్య, అధ్యాపకులు,ఇతర సిబ్బంది అభినందించారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకే ఉచిత కుట్టుశిక్షణ

ప్రొద్దుటూరు, జనవరి 30 ప్రభాతవార్త :

మహిళలు ఆర్థికంగా ఎదిగి నప్పుడే సమాజం అభివృద్ధి అవుతుందని అప్కాబ్ చైర్మన్ మల్లెల ఝాన్సీ రాణి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని స్థానిక 36 వ వార్డు సూపర్ బజార్ లో సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఉచిత కుట్టు శిక్షణ ను సద్వినియోగం చేసికోవాలనత ద్వారా కుటుంబాలకు అండగా ఉండేలా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు ఖాళీ సమయాలలో మీ పిల్లల భవిషత్తు కోసం , కుటుంబ అభివృద్ధి కోసం ఆర్థికంగా ఎదగడానికి ఇలాంటి శిక్షణ ఎంతోగానో ఉపయోగపడతాయని 45 రోజులపాటు ఈ శిక్షణ జరుగుతుందని నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి కె.మణికంఠ అన్నారు . ప్రతి మహిళ వారి కాళ్ళ మీద వారు నిలబడడానికి ఇలాంటి కుట్టు శిక్షణ కేంద్రాలు సమాజానికి ఎంతైనా అవసరమని అలాగే 36 వ వార్డు పరిసర ప్రాంతాల మహిళలు కుట్టు శిక్షణ చక్కగా వినియోగించుకోవాలని ఫౌండేషన్ అధ్యక్షులు శూలం లక్ష్మీదేవి అన్నారు ఈ కార్యమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు పామిడి . వీరయ్య యాదవ్ , కుట్టు శిక్షణ కేంద్రం టీచర్ దేవిక, భారతి, సూలం బాలరాజు, శూలం శివ ప్రసాద్, నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు విజయ్ కుమార్, అరుణ్ బాబు, యువత పాల్గొన్నారు.

సమస్యల పరిస్కారమే స్పందన లక్ష్యం

తాహశీల్దారు జీవన్ చంద్రశేఖర్

గోపవరం,నవంబర్ 30

ప్రభాతవార్త;

మండల ప్రజలకు ఏర్పడే సమస్యలను ఎప్పటి కప్పుడు పరిస్కరంచడమే స్పందన ప్రధాన లక్ష్యం అని తాహశీల్దారు జీవన్ చంద్రశేఖర్ అన్నారు. స్థానిక తాహశీల్దారు కార్యాలయంలో సోమవారం స్పందనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు స్పందన కార్యక్రమలో అందుబాటులో ఉంటారన్నారు.వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేద్రానికి సమస్యలతో బాధితులు వెళ్లినా వాటిని పరిస్కరించాల్సింది స్థానిక అధికారులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించాలన్నారు.ఈ మేరకు స్థానికంగా నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపరచుకోవాలన్నారు.ఆర్ఐ అమర్‌నాద్‌రెడ్డి మాట్లాడుతూ ఉన్నతాదికారులు ఆదేశాల మేరకూ ప్రజలకు ఏర్పడిన సమస్యలను పరిస్కారం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పిఆర్ఏఈ చిట్టిబాబు,ఎపిఎం శివప్రసాద్,ఎపిఓ జయచంద్ర, సిహెచ్ఓ గౌస్ ఎంఈఓ చెన్నయ్య ఆయా శాఖాదికారులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువుకి తీవ్ర గాయాలు

గోపవరం,జనవరి 30

ప్రభాతవార్త;

మండలంలోని పిపి కుంటకు సమీపాన సోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది, ప్రోద్దుటూరు నుంచి నెల్లూరుకు ద్విచక్ర వాహనంలో వెలుతుండగా ఈ ప్రమాదం జరిగిందిని ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. పెంచలయ్య (30) పెంచలయ్య (35) అనే ఇరువురికి గాయాల య్యాయి.ప్రమాద స్థలంనుంచి వైద్యం కోసం బద్వేలు ప్రభుత్వాసుత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించామన్నారు.

డాక్యుమెంట్ పోయినవి

పెద్దిరెడ్డి మస్తాన్‌రెడ్డి తండ్రి నారాయణరెడ్డి. అడ్రస్ : ఆంజనేయనగర్, 4-1-697-1 బద్వేలు టౌన్ మున్సిపాలిటి గోపవరం మండలం, కడప జిల్లా,ఆంధ్రప్రదేశ్,ఆటోలో జిరాక్స్ సెంటర్‌కు వెలుతుండగా నాయుక్క ఇంటి స్థలానికి సంబంధించిన డాక్యుమెంటుపోయినది,సర్వే నెంబరు, 436-15, డాక్యుమెంటు నెంబరు,5243-1977 2-1-2023వ తేదీన నాదగ్గర నుంచి పోయినది, ఎవరికైనా దొరికినచో అందచేయగలరు. అందచేసిన వారికి తగిన పారితోషికాన్ని ఇవ్వగలను సెల్ నెంబరు: 9704511320.

PUBLIC NOTICE

Under the instructions of my clint m/s shriram city union finance ltd,Kadapa2 branch issues the following notice to the General public my client intend to grant loan to smt.Sri.Badveli Vijay Sekhar Reddy S/o B.Venkata Reddy Lates, resident of Door No.24/387, Power House Road, Proddutur, Y.S.R.Kadapa District, Andhra Pradesh, Kadapa District, Andhra Pradesh,.by motgages, sale agreements, cour attachments, court disputes, etc, shall be informed to the addresses mentioned below within 5days.from the date of this notice.otherwise matter objections will not bind on my clients in the regard

tem No.1:- Schedule of property

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Proddatur Sub District, Proddatur Mandal, Thallamarpuram Gram Panchayat and village accounts, Sy.No.153 an extent of Ac.2.53 cents or 1.024 hectors of land, bounded on:-

East: 20 ft. with Road, West: Land in Sy.No.152, North: Canal, South: Land of Gudla Adinarayana Reddy;

Within these, an extent of Ac.2.53 cents or 1.024 hectors of land along with right of way and all easementary rights.

Item No.2:-

Y.S.R.Kadapa District, Proddatur Registration District, Proddatur Sub District, Proddatur Mandal, Thallamarpuram Gram Panchayat and village accounts, Sy.No.154 an extent of Ac.0.22 cents or 0.08 hectors of land, bounded on: East : Land in Sy.No.157, West: 20 ft. width Road, North : Canal, South: Land of Jestadi Suma,

Within these, an extent of Ac.0.22 cents or 0.08 hectors of land along with right of way and all easementary rights.

G.PARAMESHWAR KUMAR, ADVOCATE, PRODDATUR.

అమృతనగర్‌లో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు, జనవరి 30 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని 16వ వార్డు అమృతానగర్‌లో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడున్నర ఏళ్ల వైసిపి ప్రభుత్వ పాలనలో జరిగిన మేలును ఇంటింటికి వెళ్లి వారు వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ఇంతకు మునుపు ఎప్పుడు ఏ ప్రభుత్వం చేయని విధంగా అవ్వ తాతలకు అక్క చెల్లెమ్మలకు అన్నదమ్ములకు జగన్ ప్రభుత్వంలో లబ్ది చేకూరిందని తెలిపారు గత టిడిపి ప్రభుత్వ పాలనలో అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలను ఎలా కత్తిరించాలో ఆలోచనతో పరిపాలన చేయగా జగన్ ప్రభుత్వం అర్హులను వెతికి మరీ లబ్ది చేకూర్చుతోందని ఎమ్మెల్యే రాచమల్లు పేర్కొన్నారు ఇలాంటి ముఖ్యమంత్రిని తిరిగి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మోషా వైసీపీ నాయకులు కొని రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, బండారు సూర్యనారాయణ సుధాకర్ మాదిగ స్థానిక నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి

ప్రొద్దుటూరు, జనవరి 30 ప్రభాతవార్త :

ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు చౌడేశ్వరి నగర్ లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ ఇంఛార్జి జివి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుని, ప్రభుత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు వైసీపీ ప్రభుత్వంలో సామాన్యునికి అందే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. రాను న్న ఎన్నికలలో టిడిపి ని బలపరచి చంద్రబాబు ను సీఎంను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణాధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వి ఎస్ ముక్తియార్, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు కసి రెడ్డి వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు రబ్బా చరణ్, పల్లా రాజు, పల్లా అంజిబాబు, పల్లా సాయిరాం, అంజి, నందమూరి అభిమానులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లాభం కోసం కొరత సృష్టిస్తే కేసులు

ముద్దనూరు, జనవరి 30

ప్రభాతవార్త :

వ్యాపారస్తులు లాభం కోసం, యూరియా కొరత సృష్టించి, అధిక ధరలకు విక్రయిస్తే, వారిపైన కేసులను నమోదు చేయడం జరుగుతుందని ముద్దనూరు ఎడిఎ వెంకటసుబ్బయ్య, వ్యవసాయ అధికారి వెంకటక్రిష్ణారెడ్డి లు తెలిపారు. సోమవారం వారు ముద్దనూరు మండలంలోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రైతులకు యూరియా కొరత సృష్టించి, అధిక ధరలకు యూరియాను విక్రయిస్తే వారిపైన కేసులను నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.మండలంలో యూరియా కొరత లేదని మండలంలో 35.95 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, అవసరమైన రైతులు వచ్చి తీసుకవెళ్ళొచ్చన్నారు. ఎవరైనా వ్యాపారస్తులు రౌతులకు యూరియాను అధిక ధరలకు అమ్మితే, అలా అమ్మిన వారి వివరాలు తమకు తెలియజేస్తే, వారిపైన తక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. వ్యాపారస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అలాగే అనుమతి ఉన్న వాటిని మాత్రమే అమ్మాలని, అనుమతి లేనివాటిని అమ్మితే, వారిపైన క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎరువులను కొన్ని ప్రతి రైతుకు నగదు బిల్లును ఇవ్వాలని అయా దుకాణాదారులకు తెలియజేయడం జరిగిందన్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను అమ్మే డీలర్లు, ప్రభుత్వ నియమ నిభందనల ప్రకారం అమ్మకాలు జరపాలన్నారు. ఎలాంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలకు బాద్యులౌతారని హెచ్చరించారు. తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివ ప్రసాద్, మహమ్మద్ గౌస్

యుటిఎఫ్ మండల నూతన కమిటీ సభ్యులు.

బద్వేలు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :

యుటిఎఫ్ మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని గౌరవ అధ్యక్షులు మస్తాన్ రెడ్డి, అధ్యక్షులు శివ ప్రసాద్, సహాయ అధ్యక్షులు నరేష్, మంజుల, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, ట్రెజరర్ గుర్రయ్య, కార్యదర్శి వీరారెడ్డి, గుర్రయ్య, ఆర్.రాజా, శ్రీధర్ రెడ్డి, వెంకటరెడ్డి, శశికళ, అరుణ కుమారి, నాగ పార్వతి, దస్తగిరి, సుకన్య, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మాదన విజయకుమార్, గురు ప్రసాద్, శశి కుమార్, శివ ప్రసాద్, మహమ్మద్ గౌస్, చక్రపాణి, చెన్నయ్య, గంగయ్య, థామస్, విజయ్ కుమార్ రెడ్డి, ఆడిట్ కమిటీ సభ్యులుగా సురేష్, రవి కుమార్, సుబ్బారావు, సిపిఎస్ కన్వీనర్ పవన్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రాజీ లేని పోరాటాలు చేస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ఎన్నికల పరిశీలకులుగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి గురుప్రసాద్ వ్యవహరించారు.

సమస్యలు, ప్రజా వ్యతిరేకత లేని చోట పాదయాత్ర ప్రయోజనం శూన్యం

లోకేష్ పాదయాత్రపై మండిపడ్డ ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 30 ప్రభాతవార్త :

రాష్ట్రంలో సమస్యలు ప్రజా వ్యతిరేకత లేని ప్రభుత్వము ఉన్న చోట లోకేష్ పవన్ యాత్రల వల్ల అసలు తప్ప ఆయా పార్టీలకు ప్రయోజనం శూన్యమని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర అలాంటిదేనని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం స్థానిక రోడ్ల భవనాల శాఖ ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర పై వ్యంగాస్త్రాలు సంధించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టి మూడున్నర సంవత్సరాలుగా సుమారు లక్షా 42 వేల కోట్లు నగదు రూపంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. దీనివల్ల ప్రజలలో ఎలాంటి అస్వతృప్తి వ్యక్తం చేయని నేపథ్యంలో నారా లోకేష్ పాదయాత్ర ప్రయోజనం శూన్యమన్నారు వైసిపి ప్రభుత్వం పై విమర్శించేందుకు ఎలాంటి కారణాలు లేకపోగా 400 రోజులు పాదయాత్ర గడిపేందుకు కష్టసాధ్యమన్నారు రాష్ట్రంలోని రైతుల మోటార్లకు మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని లోకేష్ చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గోకులం మినీ గోకులం మరియు పాడి పరిశ్రమ గురించి నారా లోకేష్ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు గత ప్రభుత్వంలో 251 మంది గోకులంలో పనిచేసేవారిని వారికి 6500 జీతం గా ఇచ్చేవారన్నారు వైసీపీ ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి అందులో వారికి ఉద్యోగ అవకాశం కల్పించామన్నారు గతంలో వ్యవసాయ రంగం దండగ అన్న చంద్రబాబు తనయుడు లోకేష్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డురంగా ఉందన్నారు గ్యాస్ డీజిల్ పెట్రోల్ నిత్యవసర ధరలు రాష్ట్ర ప్రభుత్వ పరిధి లో లేవని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఎలాంటి ఆరోపణలు చేయ లేని స్థితిలో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర ప్రయోజనం శూన్యమని ఎద్దేవా చేశారు.

సాదువులకు, యాచకులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఏపిపి

బ్రహ్మంగారి మఠం, జనవరి 30

ప్రభాతవార్త :

నెల్లూరు జిల్లా వెంకటగిరి గ్రామవాసి అయిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ భూత, భవిష్యత్, వర్తమాన కాలజ్ఞాన కర్త శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకోవడం ఎంతో భాగ్యం అన్నారు. బ్రహ్మంగారిని దర్శించుకున్న అనంతరం పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకొని అక్కడ యాచకులు, సాదువులు చలికి చాలా ఇబ్బంది పడుతుంటారని వారి కోసం సహృదయంతో దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాటల్లో బ్రహ్మంగారిని దర్శించుకోవాలని చాలా రోజుల నుండి అనుకుంటున్నానని, జేజి నాయనను దర్శించుకోవడం ఈ రోజు జరిగిందని, నా జన్మ ఎంతో ధన్యమైందని, ఇక ముమ్ముందు ఎప్పుడైనా స్వామివారి దగ్గరికి వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తుంటానని పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకృతి కుమార్ తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్

టిడిపి నేత జగన్ మోహన్ రాజు

రాజంపేట అర్బన్, జనవరి 30

ప్రభాతవార్త

క్రీడల్లో రాణించినట్లయితే ఉజ్వల భవిష్యత్తు ఉందని, అందుకే యువత ఏ క్రీడను ఎంచుకొన్నా అంకితభావంతో సాధన చేసి ఉన్నత స్థానానికి చేరాలని తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జగన్‌మోహన్‌రాజు సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో విజేతగా నిలిచిన భువనగిరిపల్లె క్రికెట్ జట్టుకు రూ.50 వేల నగదు, ట్రోఫీని జగన్‌రాజు అందజేశారు. అలాగే రన్నర్స్‌గా నిలిచిన బాలాజీ లెవన్స్ జట్టుకు 30 వేల నగదు, ట్రోఫీ అందజేశారు. అలాగే మ్యాన్‌ఆఫ్‌ద మ్యాచ్‌గా నిలిచిన చంద్ర, మ్యాన్ ఆఫ్‌ద సీరిస్ హరీష్‌కు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు రాముయాదవ్, టిఎన్ ఎస్ఎఫ్ రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు పోలి శివకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి సోహైల్, నాగేంద్ర, వెంకటేశ్, శేషారెడ్డి, సూర్యనారాయణరాజు, ఆర్గనైజర్‌లు రాఘవ, శివకుమార్, కిరణ్‌కుమార్, బాబుల్‌రెడ్డి, యాసీన్ పాల్గొన్నారు.

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

- స్పందన (గ్రీవెన్స్ డే) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, జనవరి 30, ప్రభాతవార్త:

జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ స్పందనకార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నారు. స్పందన ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

హజ్‌హౌస్‌ను పున:ప్రారంభించాలి

- ఉపముఖ్యమంత్రికి వినతిపత్రం..

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త:

కడప జిల్లా చెన్నూరు మండలం ఖిలా మసీదు వక్ఫ్ భూమిలో సుమారు రూ.30 కోట్లు వ్యయంతో నిర్మించిన ఏపీ హజ్ భవనాన్ని పున: ప్రపారంభించాలని కడప హజ్ హౌస్ యాక్షన్ కమిటీ సభ్యులు డిప్యూటీ సీఎం అంజాద్‌బాషాకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2019లో లాంచనంగా ప్రారంభించిన రోజు నుంచి నేటికి 5 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ కనీసం సంరక్షణ లేని దుస్థితిలో హజ్ హౌస్ ఉన్నది. హజ్ హౌస్ సంరక్షణ విఫలం అయినందున హజ్ భవనం చుట్టుపక్కల తుంగలు, పిచ్చి మొక్కలు పెరగడం చాలా బాధాకరమని కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. వెంటనే జిల్లా యంత్రాంగం స్పందించి నలుగురు రక్షక భటులను ఏర్పాటు చేయడంతో పాటుగా, కడప హజ్‌హౌస్ (హజ్ భవన్)ను యుద్ధ ప్రాతిపదికన పున: ప్రారంభించాలని కడప హజ్‌హౌస్ యాక్షన్ కమిటటీ విజ్ఞప్తి చేస్తున్నది. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ సలావుద్దీన్, డా.గౌస్‌పీర్, కోకన్వీనర్ తన్వీర్ అహ్మద్, షబ్బీర్, ముఫ్తీ ఖాజీ ఇసాక్, కరీముల్లా, జహీర్, అన్వర్, రఫీక్‌ఖాన్, ఒవైసీ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నందిమండలం విజయ్ సుశీల్‌కుమార్ ఎన్నిక

కడప వైద్యవిభాగం, జనవరి 30, ప్రభాతవార్త:

ఏపీ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కడప జిల్లాకు చెందిన నందిమండలం విజయ్ సుశీల్ కుమార్ 1519 ఓట్లతో గెలిచారు. జాతీయ యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు ఏపీ యువజన కాంగ్రెస్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ పూర్తయ్యాయి. వివరాలు జాతి యువజన కాంగ్రెస్ యాప్‌లో పొందుపరిచారు. గత 2 నెలల నుంచి నిర్వహించిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చాలా మంది పోటీ చేశారు. ఓట్ల లెక్కింపు అనంతరం విజేతల పేర్లను ప్రకటించారు. అందులో భాగంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గెలవడం జరిగింది. ఈ సందర్భంగా నందిమండల విజయ్‌సుశీల్ కుమార్ మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికల్లో మా నాయకులు రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. అలాగే యువజన కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

యూటీఎఫ్ మండల నూతన కమిటి ఎంపిక

మండల అధ్యక్షుడు శివశంకర్, ప్రధాన కార్యదర్శి సూర్యకుమార్, ట్రెజరర్ బాబు

పెండ్లిమర్రి, జనవరి 30, ప్రభాతవార్త:

అధికారుల పాఠశాలల సందర్శన, ఉపాధ్యాయులను భయాందోళనలకు గురి చేయాలనే ఉద్దేశంతో కాకుండా విద్యా రంగాన్ని బలోపేతం చేసే ఉద్దేశంతో నిర్వహిస్తే స్వాగతిస్తామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు తెలిపారు. పెండ్లిమర్రి మండలం నూతన కమిటీ ఎంపిక సందర్భంగా కడప యూటీఎఫ్ భవన్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పీఎఫ్, ఏపీజీఎల్ఐ బకాయిలను అడుగుతున్నారని వాటి నుంచి దారి మళ్లించేందుకు గాను ఆకస్మిక తనిఖీలంటూ ఆందోళనకు గురి చేయడం మంచిది కాదని వీలైతే ప్రాథమిక విద్యా రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను పాఠశాలల విలీనాన్ని ఆపి ప్రభుత్వ విద్యా రంగానికి సహకరించాలని తెలిపారు. అనంతరం మండల నూతన కమిటీని జిల్లా ట్రెజరర్ నరసింహారావు ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు గంగన్న, అధ్యక్షులు శివశంకర్, సహాధ్యక్షులు శ్రీనివాసాచారి అజీజ. ప్రధాన కార్యదర్శి ఎం.సూర్యకుమార్, ట్రెజరర్ పి.బాబు, మండల కౌన్సిలర్లు ఇర్షాదుల్ ముజాహిద్, వెంకటరమణ, సుందర్‌రావు, లక్ష్మీదేవి, శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్లు సీవీ రమణ, జావిద్ ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా సుందర్‌రావు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

మండలంలో యూరియా, ఎరువుల కొరత లేదు

కమలాపురం, జనవరి 30,

ప్రభాతవార్త:

కమలాపుర

ఆస్తిపన్ను డబుల్ ఎంట్రీపై చర్యలు తీసుకోండి

కౌన్సిల్‌మీట్‌లో మున్సిపల్ వైస్‌ఛైర్మెన్

మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త :

పట్టణంలోని పలు వార్డుల్లో ఆస్తిపన్నులకు సంబంధించి డబుల్ ఎంట్రీలు ఉన్నాయని వీటిపరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకోవాలని మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, తెలిపారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్‌హాలులో ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. తొలుత ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కౌన్సిలర్లు సహకరించాలన్నారు. అదే విధంగా ప్రజా అవసరాల మేరకు ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. అనంతరం వైస్‌ఛైర్మెన్ మాట్లాడుతూ మాజీ సైనికులకు ఆస్థిపన్ను మినహాయించు విషయంపై గతంలో కూడా కోరడం జరిగిందని వారికి ప్రభుత్వం ఇచ్చిన జిఓ ప్రకారం మాజీ సైనికులకు ఆస్తిపన్ను మిహాయింపుపై చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో అనధికార కొళాయి కనెక్షన్లు ఉన్నట్లు పన్నులు వస్తున్నాయని వీటిపై కూడా క్షేత్రస్థాయిలో విచారణ జరిపించాలన్నారు. కోమిటివాని చెరువుకు మురికినీటి ప్రవాహాన్ని నివారించి వర్షపు నీరు వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 23వ వార్డు కౌన్సిలర్ గిరిజా సాయిశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ రెండేళ్ళుగా తమ వార్డులో ఏమాత్రం అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లుగా ఉన్నా తనకు తెలియకుండా ప్రభుత్వ పథకాలు పంపిణీ చేస్తున్నారన్నారు. మున్సిపల్ కమీషనర్ ప్రోటోకాల్ ఏమాత్రం పాటించలేదని ఛైర్మెన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ ప్రమీళ, ఆర్‌ఓ పల్లవి, డిఈ శిరీషా, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరణ

మదనపల్లె, జనవరి 30 ప్రభాతవార్త :

పట్టణంలోని బెంగుళూరు బస్టాండు సమీపంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఏపిసిసి ఆదేశాల మేరకు సోమవారం పార్టీ కరపత్రాలను ఆవిష్కరించినట్లు పట్టణ అధ్యక్షులు రెడ్డిసాహెబ్ తెలిపారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాశ్మీర్‌లో రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్ర ముగింపు సమావేశానికి మద్దతు తెలుపుతూ జాతీయ జెండా వందన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. మహాత్మగాంధీకి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో డిసిసి సభ్యులు గిరీష్‌కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సైకో పాలనకు రోజులు దగ్గర పడ్డాయి

కురబలకోట, జనవరి 30 ప్రభాతవార్త :

సైకో పాలనకు రోజులు దగ్గర పడ్డాయని టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ అన్నారు. టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో సోమవారం పాల్గొని ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యువగళం పాదయాత్రను చూసి జగన్‌కు వనుకు పుట్టిందని విమర్శించారు. ఈ పాదయాత్రకు వస్తున్న జనవాహినిచూసి సైకో పాలనకు ప్రజలు చమరగీతం పాడుతారని ఆయన అన్నారు. ఈ పాదయాత్రలో బొగ్గుభాస్కర్, రుద్రా బాలక్రిష్ణ, సోమల మహేష్, ఆలం వల్లి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల వేలంలో రూ.1.89లక్షలు ఆదాయం

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

వాహనాల వేలంలో రూ.1.89లక్షలు లాభం వచ్చినట్లు రెండో పట్టణ సిఐ మురళీక్రిష్ణ ఒకటవ పట్టణ ఎస్ఐ హరిహరప్రసాద్‌లు తెలిపారు. పలుకేసుల్లో పట్టుబడిన కారు, ఏడు ద్విచక్రవాహనాలకు సోమవారం వేలం నిర్వహించడగా ఈ ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు.

విద్యుత్‌ఘాతంలో బీహార్‌వాసికి గాయాలు

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

విద్యుదాఘాతంతో బీహార్ వాసి గాయపడ్డాడు. ఈసంఘటన కలికిరి మండలంలో చోటు చేసుకొంది. పోలీసులు కథనం మేరకు బీహార్‌రాష్ట్రంకు చెందిన అమన్‌కుమార్(24) ఆరునెలల క్రితం రోడ్డు పనులు చేసేందుకు కలికిరికి వచ్చాడు. ఈ నేపథ్యంలో సోమవారం పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. గాయపడిన అతన్ని అక్కడే పనిచేస్తున్న సిబ్బంది హుటాహుటిన మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అవుట్‌పోస్టు సిబ్బంది సమాచారాన్ని కలికిరి పోలీసులకు తెలిపారు.

రాబోవు భవిష్యత్తు అంతా చిరుధాన్యాలదే

వాల్మీకిపురం, జనవరి 30 ప్రభాతవార్తః

ఆహార పద్ధతులలో అనూహ్య నూతన మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఈక్రమంలో చిరుధాన్యాలు ఆస్థానాన్ని భర్తీ చేయనున్నాయని ఆహార మార్పుల్లో రాబోవు భవిష్యత్తు అంతా చిరుధాన్యాలదేనని రాష్ట్ర వ్యవసాయశాఖ పర్యవేక్షణ అధికారి లక్ష్మణ్‌రెడ్డి అన్నారు. 2023 ఏడాదిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ చిరుధాన్యాల ఏడాదిగా ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం స్థానిక ఆర్‌బీకేలో డివిజన్ స్థాయిలో ఆర్‌బీకేలో డివిజన్ స్థాయిలో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. స్థానిక సర్పంచి గంగులమ్మ అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్‌బీకే ఛైర్మన్ నీళ్ళ బాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి చిరుధాన్యాలు సాగుకు ప్రోత్సాహకాలు, విత్తన రాయితీ తదితర అంశాలపై రైతులకు వివరించారు. మండల స్థాయి అధికారులంతా ధాన్యాల సాగుకు కషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏడీఏ వాణిశ్రీ, శ్రీకాంత్, జడ్పీటీసీ సభ్యురాలు నిర్మల, ఉప సర్పంచి కేశవరెడ్డి, కేవీకే శాస్త్రవేత్తలు పీరుసాహెబ్, పెద్దమండెం, కలికిర, కలకడ, గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల వ్యవసాయాధికారులు, ఆర్‌బీకే సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గడప గడప పథకం కింద నిధులు మంజూరు

కురబలకోట, జనవరి 30 ప్రభాతవార్త :

గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం కింద మండలంలోని ఆరు గ్రామ సచివాలయాలకు రూ.1.20కోట్లు మంజూరు అయినట్లు ఎంపిపి దస్తగిరిసాబ్, మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్‌రెడ్డిలు తెలిపారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, కురబలకోట మండలంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో సమస్యలను గుర్తించిన ఎమ్మెల్యే ప్రభుత్వానికి నిధులు మంజూరుకు నివేధికలు పంపడంతో ఈ నిధులు మంజూరు అయినట్లు వారు తెలిపారు. ఈ నిధులతో పల్లెల్లో సిసిరోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు వారు తెలిపారు. ఆమోదం లభించగానే ఈపనులు గ్రామ సచివాలయ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు సమన్వయంతో త్వరితగతిన పనులు చేపట్టాలని వారు కోరారు.

న్యూలిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌లో సైన్స్‌ఫెయిర్

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

పట్టణంలోని ఎస్ఐబి కాలనీలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్‌మీడియం హైస్కూల్‌లో సైన్స్‌ఫెయిర్ నిర్వహించారు. ఇందులోభాగంగా విద్యార్థులు రూపొందించిన పలు రకాల నమూనాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మంజుల, ప్రధానోపాధ్యాయులు రామక్రిష్ణారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న మేధో సంపత్తిని వెలికి తీయడానికే ఇటువంటి సైన్స్‌ఫెయిర్‌లు ఎంతో దోహదపడుతాయన్నారు. సుమారు విద్యార్థులు 200న మూనాలను రూపొందించినట్లు వారు పేర్కొన్నారు. ఇందులో ప్రదానమైనవి సోలీర్ సిస్టమ్, హైడ్రాలిక్ సిటి, స్పీడ్ బ్రేకర్స్‌ద్వారా పవర్ జెనరేషన్, సైన్స్ హరర్‌షో, మ్యాజిక్‌షో, గాలి కాలుష్యం, ఓజోన్ లేయర్, గ్లోబల్ వామింగ్ తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డిశేఖర్, జమీలా, సబ్జాన్, విష్ణు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు యత్నించి ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారు. పోలీసుల కథనం మేరకు మదనపల్లె పట్టణంలోని రామారావుకాలనీకి చెందిన శాంతమ్మ(35) కుటుంబ కలహాలతో సోమవారం ఉదయం ఇంటిలోనే ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబసభ్యులు ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రెండవ పట్టణ పోలీసులు విచారణ చేస్తున్నారు. మదనపల్లె రూరల్ మండలం మాలేపాడు పంచాయితీ ఆవులపల్లెకు చెందిన ఇంటర్ విద్యార్థిని(17)ఇంటిలో ఏపనిచేయడం లేదని తల్లిదండ్రులు మందలించారు.దీంతో మనస్థాపానికి గురై పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబసభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మదనపల్లె రూరల్ మండలం కొత్తపల్లెకు చెందిన రోహిత(28) ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులతో గొడవపడి పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. కుటుంబ సభ్యులు ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు విచారణ చేస్తున్నారు.

అధికారిక లాంచనాలతో హెడ్‌కానిస్టేబుల్‌కు అంత్యక్రియలు

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

అధికారిక లాంచనాలతో సిఆర్‌పిఎఫ్ హెడ్‌కానిస్టేబుల్ అరుణాదేవికి సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. మదనపల్లె రూరల్ మండలం తురకపల్లె సమీపాన ఈనెల 28న రోడ్డు ప్రమాదంలో సిఆర్‌పిఎస్ హెడ్‌కానిస్టేబుల్ అరుణాదేవి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె భర్త రవీంద్ర కాశ్మీర్ నుంచి ఆదివారం రాత్రి మదనపల్లెకు చేరుకొన్నారు. ఈనేపథ్యంలో మృతురాలి అత్తగారు గ్రామమైన రాయనచెరువుపడ్డిపల్లెలో అంత్యక్రియలు నిర్వహించే ఏర్పాట్లుచేశారు. పశ్చిమ బెంగాల్ నుంచి సిఆర్‌పిఎఫ్ సిబ్బంది కలికిరి నుంచి వచ్చిన సిఆర్‌పిఎఫ్ కమాండర్ రవికుమార్, మదనపల్లె రూరల్ సిఐ సత్యనారాయణ, ఎస్ఐ సుధాకర్‌లతో పాటు సిఆర్‌పిఎఫ్ సిబ్బంది అరుణాదేవి పార్థివ దేహంపై జాతీయజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంనతరం అధికార లాంఛనాలతో ఆమెకు అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబసభ్యులు కన్నీటి పర్యాంతమయ్యారు. దేశ రక్షణలో ప్రాణాలు అర్పించాలని కలలు కన్న అరుణాదేవి ఆటోడ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిందని వారు రోధించడం అందర్ని కలచివేసింది.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

పీలేరు, జనవరి 30 ప్రభాతవార్తః

పీలేరు వారపుసంతలో గుర్తు తెలియని వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఎస్సై నరసింహుడు సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి జరిగి ఉంటుందని భావించినట్లు ఎస్సై తెలిపారు. సమాచారం అందుకుని సంఘటనా స్థలనికి చేరుకుని మతదేహాన్ని పరిశీలించిన ఎలాంటి ఆధారాలు లభించలేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య కేసుగా నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఎవరికైనా ఆచూకి తెలిస్తే పీలేరు పోలీసులకు సమాచారం ఇవ్వగలరని

కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకూడదు

కేవి.పల్లె, జనవరి 30 ప్రభాతవార్తః

కుష్టు వ్యాధి వంశపారంపర్యం కాదని ఎవరికైనా రావచ్చుని గర్నిమిట్ట పీహెచ్‌సీ వైద్యాధికారిణి శ్యామల అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జాతిపిత గాంధీజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నేడు గాంధీజీ వర్ధంతి సందర్భగా కుష్టు వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను స్మరించుకుంటూ జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన దినోత్సవం నిర్వహించుకుంటున్నామని ఈరోజు నుంచి ఫిబ్రవరి 13వతేదీ వరకు స్పర్శ లెప్రసీ అవేర్నెస్ క్యాంపెయిన్ పేరిట గ్రామాలలో విస్తతంగా ప్రచారం చేసి కుష్టు వ్యాధి లక్షణాలు, చికిత్స నివారణోపాయాలు గురించి అవగామన కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మీ, రమాదేవి,పురుషోత్తం, చెన్నమ్మ

వైభవంగా మహారుద్రాభిషేకం

వాల్మీకిపురం, జనవరి 30 ప్రభాతవార్తః

స్థానిక కోనేటి వీధిలో కొలువైన శ్రీలక్ష్మీకామేశ్వరస్వామి వారి ఆలయంలో మాఘమాసం సోమవారం రోజు పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవతో కార్యక్రమాలు ప్రారంభమై నిత్యసేవలో అనంతరం స్వామివారికి జలాభిషేకం, పంచామతాభిషేకం, నిర్వహించారు. తదుపరి బిల్వర్చన, మహారుద్రాభిషేకం, తదితర కార్యక్రమాలను వేద పండితులు మంత్రోచ్చారణల మద్య కన్నుల పండుగగా జరిపించారు. ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరైయ్యారు. ఆలయ ప్రధాన అర్చకులు గోనవరం శీనాస్వామి మాఘమాసం విశిష్టతను భక్తులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ధర్మకర్త శంకరాచారి, ఉప సర్పంచి కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 30, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో స్నోవాసిస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ లిమిటెడ్ వారు బీటెక్ చివరి సంవత్సరం సీఎస్‌సీ మరియు ఈసీఈ విద్యార్థులకు ప్రాంగణ ఎంపికలో సీఎస్‌సీకి చెందిన విజయలక్ష్మి వార్షిక ఆదాయం రూ.5లక్షలతో, మరియు ఈసీఈ విద్యార్థిని హై మావతి రూ.4లక్షల వేతనంతో ఉద్యోగాలకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డా.పాం దురంగన్‌రవి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ డా.రాజేంద్రప్రసాద్‌లు అభినందించారు.

ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వం చొరవచూపాలి

– పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య

బద్వేలు, జనవరి 30 ప్రభాతవార్త :

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం చొరవ చూపాలని పిఆర్‌టియు ఏపి రాష్ట్ర అధ్యక్షులు మిట్టా కృష్ణయ్య డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల విరామ సమయంలో బద్వేలు, గోపవరం మండలాలలోని వివిధ పాంశాలల్లో ఉపాధ్యాయ సమస్యలపై ఉపాధ్యాయ నిపుణులతో సమావేశం నిర్వహించారు. ఉపాధ్యాయులకు, ప్రభుత్వానికి మధ్య ఉన్న అంతరంను తగ్గించాలంటే ప్రభుత్వం వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని, ఎంఈవో పదోన్నతులను పూర్తి చేయాలని, నూతన 12వ పిఆర్‌సి కమిటీని నియమించాలని, డిఏ బకాయిలు చెల్లించాలని, పిఎఫ్, ఏపిజిఎల్ఐ రుణాలు అంతిమ చెల్లింపు వెంటనే చేపట్టాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, ఇహెచ్ఎస్ పథకం, హెల్త్ కార్డులను సమర్థవంగా అమలు జరపాలని కోరారు. అలాగే ప్రస్తుతం జరిగిన పదోన్నతులను ఏడిహెచ్ఓసిగా కాకుండా రెగ్యులర్‌గా నిర్వహించాలని, విద్యా శాఖ ఉన్నతాధికారులు పాఠశాలలను తనిఖీ చేయు సమయంలో సిబ్బందిని భయభ్రాంతులకు గురిచేయకుండా ఉపాధ్యాయులతో స్నేహ పూర్వకంగా ఉండాలని, తద్వారా ప్రభుత్వం చేపడుతున్న ఎన్నో విద్యాభివృద్ధి కార్యక్రమాలు విజయవంతానికి పాటుపడుతాయన్నారు. పిఆర్‌సి 2022 ప్రకారం జీతాలు పెంచాలని, పార్ట్ టైం కాంట్రాక్ట్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ వారికి ఎంపిఎస్ అమలు చేయాలని, గురుకుల ఉపాధ్యాయులకు 7 ప్రత్యేక సాధారణ సెలవులు మంజూరు చేయాలని కోరారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిఆర్‌టియు ఏపి బలపరిచిన అభ్యర్థి రామచంద్రారెడ్డికి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు వెంకట రమణ, ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామక్రిష్ణ రాజు, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు, జిల్లా నాయకులు రవీంద్ర, రాజు, రఘువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత మహాత్మా గాంధీ సందర్భంగా విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ

కాశినాయన, జనవరి 30 ప్రభాతవార్త :

మండలంలోని మిద్దెల హరిజనపాలెం ఎలిమెంటరీ పాఠశాల నందు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్.నారాయణ రెడ్డి సంఘ సేవకుల ఆధ్వర్యంలో రమణయ్య కుమారులు, కె.శ్రీరామ మూర్తి, ఎన్ఆర్ఐ ఆర్థిక సహాయ సహకారంతో విద్యార్థినీ విద్యార్థులకు అవసరమైన పెన్నులు, పెన్సిళ్ళు, కంబాక్సులు, బలపాలు, కాపి రైటింగ్ పుస్తకాలు, పలకలు వారి చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి.యస్.నారాయణ రెడ్డి సంఘ సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యలో రాణించినట్లయితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, ఎవరైనా దొంగలించలేనిది ఏదైనా ఉందంటే అది ఒక్క విద్య మాత్రమే అన్నారు. విద్య ద్వారా పేద, ధనిక అనే తేడా లేకుండా జీవితంలో ముందుకెళ్ళవచ్చన్నారు. ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్రా చెన్నకృష్ణయ్య మాట్లాడుతూ మా పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు చదువు కోవడానికి, రాసుకోవడానికి ఉపయోగపడే విద్యా సామాగ్రిని అందజేసినందుకు దాత అయిన శ్రీరామమూర్తికి, బి.ఎస్.నారాయణ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత భారత దేశ సైనికులు అంబవరం రమణా రెడ్డి, యర్రబెల్లి నారాయణ, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బాలికలకు క్రీడా సామాగ్రి వితరణ

కాశినాయన, జనవరి 30 ప్రభాతవార్త :

కలసపాడు మండలంలోని పెండ్లిమర్రి వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని బాలికలకు సోమవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత ఉపాధ్యాయులు చెముదూరి వీర స్వామి హాజరై మాట్లాడుతూ దేశానికి మంచి పేరు తీసుకువచ్చిన పి.టి.ఉష, పి.వి.సింధు లాంటి మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినులు క్రీడలలో రాణించాలన్నారు.సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం యువ అధికారి కె.మణికంఠ సహకారంతో క్యారంబోర్డు, వాలీబాల్, త్రోబాల్, షటిల్ వంటి వివిధ క్రీడా సామాగ్రిని విద్యార్థినులకు అందజే శామన్నారు. అనంతరం గత నెల 24వ తేది రాష్ట్ర స్థాయిలో కేంద్ర మంత్రి మురళీధర్ చేతుల మీదుగా గౌరీజీ యువ పురస్కారం ఈ నెల 26వ తేదీన జిల్లా కలెక్టర్ విజయరామరాజు చేతుల మీదుగా ఉత్తమ సమాజ సేవకుడిగా పాపిజెన్ని రామకృష్ణా రెడ్డికి అవార్డు అందుకోవడంతో పాఠశాల సిబ్బంది ఆయనను శాలువా, పుష్పగుచ్చంతో ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి సిరిగిరి శివ, పాఠశాల ఇన్‌ఛార్జ ప్రీతి, ప్రభావతి, శైలజ, వీణ, కృష్ణవేణి, విజయవాణి, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదు

కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సు – వైద్యాధికారి జ్యోత్స్న స్వర్ణలత

బద్వేలు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :

మండల పరిధిలోని బయనపల్లి గ్రామంలో కుష్ఠు వ్యాధిపై అవగాహన సదస్సును వైసీపీ యువజన వింగ్ జిల్లా అధ్యక్షులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం కుష్ఠు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చూపరాదని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా॥ జ్యోత్స్న స్వర్ణలత అన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా॥ జ్యోత్స్న స్వర్ణలత, వైసీపీ నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి అంటు వ్యాధి కాదని, స్పర్శ లేని పొడలు, మచ్చలు లాంటి లక్షణాలు కలిగిన కుష్ఠు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఫిబ్రవరి 13వ తేదీ వరకు కుష్ఠు వ్యాధి పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారు వైద్య సిబ్బంది వద్ద చూపించుకోవాలని, కుష్ఠు వ్యాధికి చికిత్స ఉందని, ఆ వ్యాధి పూర్తిగా నయం అవుతుందన్నారు. అనంతరం కుష్ఠు వ్యాధిని పారద్రోలేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, వాటర్ షెడ్ ఛైర్మెన్, మండల ఇన్‌ఛార్జ్ శ్రీకాంత్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్య, సిహెచ్‌వో భవాని, హెల్త్ అసిస్టెంట్ వీరజనార్ధనరావు, వైద్య సిబ్బంది గీత, బాలరాణి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోసువారిపల్లెలో సోమవారం స్వామికి వసంతోత్సవం

తంబళ్లపల్లె, జనవరి 30, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలో వెలసిన టీటీడీ శ్రీలక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం శ్రీ కలియుగ మహా పురుషుడు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా వసంతోత్సవ కార్యక్రమాలు టీటీడీ వేద పండితుల మధ్య మంగళ హారతులు, ప్రజల దీవెనల మధ్య వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా స్వామి వారితో పాటు శ్రీదేవి, భూదేవిలకు ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, ధూపదీప నైవేద్యాలు సమర్పించి అనంతరం స్వామి వారి వసంతోత్సవ కార్యక్రమం కోసువారిపల్లె ప్రజలు, భక్తులు ఆనందంతో పులకరించిపోయారు. ఈ కార్యక్రమాలు డిప్యూటీ ఈవో వరలక్ష్మీ, సూపరింటెండెంట్ ముని చెంగల్ రాయులు ఆధ్వర్యంలో టీటీడీ ప్రధాన అర్చకులు విశ్వనాథ్ భట్టార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం ధ్వజారోహణం జరిగింది.

వైభవంగా శ్రీసుబ్రమణ్యస్వామి కళ్యాణం

వాల్మీకిపురం, జనవరి 30 ప్రభాతవార్తః

పట్టణ శివారు ప్రాంతంలో కొలువైన శ్రీసుబ్రమణ్యస్వామి వారి ఆలయంలో మాఘమాసం సోమవారం కతిక నక్షత్రం పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి వారి కళ్యాణోత్సవాన్ని వేద పండితులు మంత్రోచ్చారణల మధ్య కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుబ్రమణ్యస్వామి వారికి అర్చన, పంచామతాభిషేకం, తోమాలసేవ తదితర కార్యక్రమాలతో పాటు నిత్యసేవలు నిర్వహించారు. స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహించారు. స్వామివారికి చేసిన విశేషాలంకరణ భక్తులకు ఆకట్టుకుంది. ఈసందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్

అమరవీరుల సేవలు మరువలేనివి

– ఎస్‌బివిఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ వెంకట సుబ్బారెడ్డి

బద్వేలు అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త :

అహింసనే ఆయుధంగా చేతబూని సమరాన్ని సాగించి అఖండ విజయ సంపదను భరతమాతకు అందించిన మహోన్నత వ్యక్తి జాతిపిత మహాత్మా గాంధీ అని, దేశ రక్షణ కోసం తమ సర్వస్వాన్ని దారబోసి పగలనక, రాత్రనక అహోరాత్రులు కాపలా కాసి తమ ప్రాణాలు సైతం లెక్క చేయని అమరవీరులు ఎందరో ఉన్నారని, వారందరినీ స్మరించుకోవలసిన అవసరం, వారి త్యాగాలను గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులకు బిజివేముల వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డా॥ కె.వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడైన గాంధీజీ మరణించిన జనవరి 30వ తేదీన అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో అమరవీరుల త్యాగాలను తెలియజేశారు. ఎందరో త్యాగధనుల త్యాగాల ఫలితమే నేటి మన జీవనం అని, మన సైనికులు అనుక్షణం సరిహద్దు ల్లో కంటికి రెప్పలా కాపలా కాస్తుంటే మనం ఇక్కడ జీవితాన్ని అనుభవిస్తున్నామ న్నారు. మహాత్మా గాంధీజీ సేవలు మరువలేనివని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్తలు డా॥ యం.దొరస్వామి నాయక్, సి.హెచ్.ఈశ్వరయ్య, మహేష్‌తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,

వంతెన శిథిలం! ప్రయాణం భయం!!

బద్వేలు రూరల్, జనవరి 30 ప్రభాతవార్త :

మండల పరిధిలోని కొంగలవీడు పంచాయతీ సమీపంలో గల కడప-బద్వేలు ప్రధాన రహదారిలో గల చిన్న సగిలేరు వంతెన శిథిలావస్థకు చేరుకోవడం జరిగింది. ప్రయాణికులు ఈ వంతెనపై భయం భయంగా ప్రయాణం సాగిస్తున్నారు. రోజుకు వందలాది వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ మార్గం ప్రమాదకరంగా ఉండడంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. వంతెన ఎప్పుడు కూలుతుందో అన్న భయం కూడా ఇటీవల పలువురికి జరిగిన ప్రమాదాలను బట్టి తెలుస్తుంది. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి వంతెనకు మరమ్మత్తులు చేయించి ఇబ్బందులు కలగకుండా చూడాలని వాహనదారులతో పాటు పలువురు ప్రజలు కోరుతున్నారు.

శాస్త్రోక్తంగా మాఘ మాసం విశేష పూజలు

బద్వేలు అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త :

మాఘ మాసం పురస్కరించుకొని పలు ఆలయాలలో స్వామివారికి పలు రకాల విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. సిద్ధవటం రోడ్‌లోని శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయాంజనేయ స్వామి దేవస్థానంలో సోమవారం ఆలయ అర్చకులు వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజామునే పలు రకాల విశేష పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా రామకృష్ణ మెడికల్ స్టోర్ నిర్వాహకులు కుప్పం సుధాకర్, సతీమణి దాక్షాయణి దేవి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలను నిర్వహించి, అనంతరం స్వామివారి ప్రసాదాలను అందజేశారు.కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, ఆలయ మేనేజర్ మాడపూరు రమణ, పలువురు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

దువ్వూరు, జనవరి 30, ప్రభాతవార్త:

మండల పరిధిలో జగనన్న కాలనీల్లో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి అడా వైస్‌ఛైర్మన్ ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ సచివాలయంలో గృహ నిర్మాణాలు పురోగతి కన్పించాలన్నారు. ఎప్పటికప్పుడు లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ గృహాల నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. చింతకుంట, దువ్వూరు, ఎడమడకలో కూడా నిర్మాణాలు త్వరగా జరిగేలా చూడాల్సిన బాధ్యత హౌసింగ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లపై ఉందన్నారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాల వంటి వాటిని కూడా పూర్తి చేయాలన్నారు. సమీక్షలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏఈ సుబ్రమణ్యం, శివకుమార్‌లు పాల్గొన్నారు.

పిక్ ప్యాకెటర్ల చేతివాటం

– 5 నిమిషాల్లోనే నగదు, నగల బ్యాగు కాజేసిన దుండగులు

– లబోదిబోమంటున్న బాధిత మహిళ – పోలీసులకు ఫిర్యాదు

కడప క్రైం, జనవరి 30, ప్రభాతవార్త:

చెన్నై నుంచి పిల్లలతో పెండ్లిమర్రి మండలంలోని తన పుట్టింటికి వచ్చింది. కడప రైల్వేస్టేషన్‌లో రైలు దిగి తన బిడ్డలకు దుస్తులు తీసుకునేందుకు తండ్రిని పిలిపించింది. తన పిల్లలు, తండ్రితో కలిసి వైవీ స్ట్రీట్‌లో షాపింగ్ చేసింది. ఇదే అదునుగా భావించిన పిక్ ప్యాకెట్లు ఆమె బ్యాగును కాజేశారు. అందులో నగదు, నగలు ఉండడంతో బాధిత మహిళ లబోదిబోమని పోలీసులను ఆశ్రయించిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆమెను స్టేషన్‌ను తీసుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే పెండ్లిమర్రి మండలం మర్రిమాకులపల్లె గ్రామానికి చెందిన మల్లేశ్వరి భర్త చెన్నైలో ఉద్యోగం చేస్తుండడంతో ఆమె, పిల్లలు అక్కడే ఉంటున్నారు. పుట్టింటికి సోమవారం ఆమె బయలుదేరింది. వస్తూ 12 తులాల బంగారు నగలు, రూ.7వేలు నగదు ఆ బ్యాగులో పెట్టుకొని చెన్నై నుంచి కడపకు వచ్చారు. షాపింగ్ కోసం వైవీ స్ట్రీట్ చేరుకొని తన బ్యాగును పరిశీలించగా బంగారు నగదు ఉన్న చిన్న బ్యాగు కనిపించలేదు. పిల్లల గజ్జలు మాత్రం బ్యాగులో ఉండి నగదు, నగల బబ్యాకు మాత్రమే పిట్ ప్యాకెట్లు చాకచక్యంగా కొట్టేసి అక్కడి నుంచి చల్లగా జారుకోవడంతో ఆమె వైవీ స్ట్రీట్‌లో బోరు మంది. ఆమె పిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ద్వారా పిట్ ప్యాకెట్ల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

గంగమ్మ జాతరకు హాజరయిన ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్

వీరబల్లి.జనవరి30 ప్రభాతవార్త

మండలంలోని ఓదివీడు పంచాయతీలో దూలహరిజన వాడ దగ్గర వెలసిన గంగమ్మ జాతరకు సోమవారం రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, ఉమ్మడిజిల్లాల జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డిలు పాల్గొన్నారు. వీరితోపాటు మండల స్థాయి వైసిపి నాయకులు వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి, ఎంపిపి రాజేంద్రనాథరెడ్డి, వీరనాగిరెడ్డిలు పాల్గొన్నారు. గ్రామస్థాయి వైసిపి నాయకులు సారథిరాజు, సుబ్బరామరాజు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు. అనంతరం గుడి దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన మహోన్నతుడు జాతిపిత

–డా.ఎం.సుధాకర్‌రెడ్డి

రాయచోటి. జనవరి 30 ప్రభాతవార్త

నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి చూపిన మహోన్నతుడు జాతిపిత మహాత్మ గాంధీని శ్రీ సాయివిద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ ఎం.సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా గాంధీజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మాగాంధీ 20వ శతాబ్దంలో మానవాళిని అత్యధికంగా ప్రభావితం చేసిన నాయకులలో ముందు వరుసలో నిలిచిన జాతిపిత చేత కర్ర బట్టి నూలు వడికి మురికివాడలు శుభ్రం చేసి కులమతబేధాలను రూపుమాపారని ఆయన అన్నారు. బాపూజి చూపిన సత్యం అహింసా మార్గాలు భావితరాలకు బంగారు బాటగా నిలిచాయి. ఒక సామాన్య కుటుంబంలో జన్మించిన బాపూజి తాను నమ్మిన సిద్ధాంతాలను ఆచరించి దేశములోనే కాకుండా ప్రపంచ చరిత్రలోనే తనకుంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందినట్లు తెలిపారు. శ్వేత జాతీయులు దూర అహంకారాన్ని ఎదిరించి జాతి బేధాన్ని తొలగించేందుకు అవిశ్రాంత పోరాటం సాగించినట్లు ఆయన చెప్పారు. దేశానికి పల్లెలు పట్టుకొమ్మలని పల్లెలు అభివృద్ధి అని గాంధీజి సిద్ధాంతాని న్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా.వి.బా లాజి, ఎన్ఎస్ఎస్ అధికారి కరుణాకర్ వివిధ విభాగాధిపతులు, అద్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటల ద్వారా మానసిక ఉల్లాసం

–జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి

రాయచోటి, జనవరి 30 ప్రభాతవార్త

ఆటల ద్వారా మానసిక ఉల్లాసం వికాసం ఆరోగ్యం దేహదారుఢ్యం అభివృద్ధి చెందుతాయని అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి అన్నారు. సోమవారం రాయచోటిపట్టణం ఐకె స్కూల్‌లో జిల్లా ఛాంపియన్‌షిప్ కబడ్డి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ వినయ్‌కుమార్ నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామణీ క్రీడలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం చాలా ఉందని వారు అన్నారు. అనంతరం ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నటువంటి ఐకె పాఠశాల వారిని అభినందించారు. ఈ టోర్నమెంట్‌లో జిల్లా నుంచి ప్రభుత్వ, ప్రవేట్, కార్పోరేట్ పాఠశాలల నుంచి దాదాపుగా 22 జట్లు పాల్గొన్నారని తెలిపారు. రేపు బాలికలకు ఉంటుందని వారు తెలిపారు. విద్యార్తులకు బోజనం, వసతి ఏర్పాటు చేశామని ఆర్గనైజర్ వినయ్‌కుమార్ తెలిపారు.కార్యక్రమంలో ఐపిఎల్ క్రికెట్ హరిశంకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్, ఐకె పాఠశాల కరస్పాండెంట్ ఈషాక్‌అలీఖాన్, శ్రీనివాసరాజు, నరసింహారెడ్డి, వీరాంజనేయులు, రమేష్‌బాబు,లలితమ్మ, క్రీడాకారులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మునికి నివాళులు

పులివెందుల రూరల్, జనవరి 30, ప్రభాతవార్త :

మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా పులివెందులలోని నాలుగురోడ్ల కూడలిలో ఉన్న గాంధీ విగ్రహానికి రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు గంగాధర్‌రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్వాతంత్ర్య సాధనకు ఆయన చేసిన కృషిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీసీసెల్ కన్వీనరు చంద్రమౌలి, కౌన్సిలర్లు కిషోర్, ఖాదర్, కొండల్‌రావు రంగనాయకులు, నాయకులు డేనియల్, సిద్దయ్య, లక్ష్మినారాయణ, సంపత్, రాజేష్, షమీవుల్లా, కృష్ణమూర్తి, రవి, మాధవ్ లక్ష్మినారాయణరెడ్డి, అవోపా రాష్ట్ర కన్వీనరు మేడా సాయిబాబా, శ్రీరామ్, సోఫాల వీరా, తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లెలో :

స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు అందించిన మహనీయుడు మహాత్మాగాంధీ అని వేంపల్లె టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా సోమవారం వేంపల్లెలోని టీడీపీ కార్యాలయంలో మహాత్ముని చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హక్కుల సాధనకై శాంతియుత పోరాటమార్గాన్ని ప్రవచించి, ఆచరణలో చూపిన మహాత్మాగాంధీ చిరస్మరణీయులన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా టీడీపీ బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో మండల మైనార్టి అధ్యక్షుడు తెలంగాణవలి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య, పట్టణ అధ్యక్షుడు రమేష్, మండల కమిటి సభ్యులు షేక్ మహమ్మద్, వీరభద్ర, పూల అల్లాబకాష్, డక్కా రమేష్, ఈశ్వరయ్య, షేక్ బాబావలి, ఇలియాస్, బాషా, నాగశేఖర్, యుగంధర్, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గాంధేయవాదమే కాంగ్రెస్ నినాదం :

సత్యం, అహింస, సత్యాగ్రహం, నిరాడంబరత అనే గాంధీజీ ఆయుధాలకు కాలదోషం లేదని, ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లెలో మహాత్మాగాంధీ 75వ వర్ధంతిని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మద్యపాన నిషేధం గాంధీజీ ఆశయమని, వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో సంపూర్ణమద్యపాన నిషేధం అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాధురిరెడ్డి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శులు రామకృష్ణ, చెన్నకేశవ, ధ్రువకుమార్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఉత్తన్న, అమర్‌నాథ్‌రెడ్డి, శివ, బద్రి రాఘవయ్య, వెంకటేష్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆహార శాస్త్ర విజ్ఞాన కళాశాలలో వర్క్‌షాప్ నిర్వహణ

పులివెందుల, జనవరి 30, ప్రభాతవార్త :

పులివెందులలోని ఆహారవిజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఆహార ప్రాసెసింగ్ సెక్టార్‌లో వ్యవస్థాపక అవకాశాలపై అనే అంశంపై సోమవాం ఆహార విజ్ఞానశాస్త్ర కళాశాల, ఐఐపీఎం బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన గావించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహార తయారీలో ఉన్న అంశాలపై ఈ వర్క్‌షాప్ జరుగుతుందని, ఈ ప్రాంతంలో ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఐపీఎం అధ్యాపకులు అరుణ్‌భట్టాఆర్య సబీరసూల్, చెన్నకేశవరెడ్డి పాల్గొన్నారు.

మోటేషన్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

–జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి. జనవరి 30 ప్రభాతవార్త

మ్యుటేషన్ దరఖాస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కరించాలని ఆర్‌డివోలు, తహశీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీవీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మ్యుటేషన్ దరఖాస్తులు మీద తహశీల్దార్ ప్రత్యేక దృష్టి పెట్టాలనాన్రు. మ్యుటేషన్ కరెక్షన్‌కు సంబందించి దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకూడదన్నారు. దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని గ్రామాలలో పీల్డ్ పిటిఎల్ఆర్ ఖచ్చితంగా పూర్తి చేయాలన్నారు. 90 రోజుల్లో ఇంటి పట్టాలుకు సంబందించి ప్రాపర్‌గా పెండింగ్ లేకుండా త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటిజన్ ఔట్రిచ్ 33 శాతం చేశారని, వాలంటీర్లు ద్వారా చేయించాలని ఎంపిడివోలను కలెక్టర్ ఆదేశించారు. కుల, ఆదాయ దృవీకరణ పత్రాలు సర్వే 75 శాతం చేశారన్నారు. జిల్లాలోని అన్ని సచివాలయాల్లో సిబ్బంది విధిగా బయోమెట్రిక్ 100 శాతం తప్పకుండా వేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. జిజిఎంపి 9 బిల్స్ అప్‌లోడ్ చేయాల్సి ఉందన్నారు. 11 పనులు ఇంకా ప్రారంభం కావాల్సిందన్నారు. ప్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ సంబందించి రైస్‌కార్డు, హౌస్‌సైట్‌లపై ప్రత్యేక దృష్టి పెట్ట బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండా గడువులోగా పరిష్కరించాలన్నారు. ఈ సమీక్షలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్‌వో సత్యనారాయణ, ఆర్‌డివో రంగస్వామి, సిపిఓ కృష్ణానాయక్, ఎడి జయరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన పశుసంరక్షణ సంక్షేమ పథకాలు

చిట్వేలి, జనవరి 30 ప్రభాతవార్త

పశు సంరక్షణ సంక్షేమ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం డాక్టర్ భువనేశ్వరి ఆధ్వర్యంలో చిట్వేలి మండల పరిధిలోని గట్టుమీదపల్లె గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజంపేట డిడి ఆక్టర్ ఆరిఫ్ మాట్లాడుతూ జంతువులు కూడా మనవలే ప్రాణులేనని అన్నారు. వాటిని సంరక్షిండం మన బాధ్యతని అన్నారు. మానవాళి మనుగడకు జంతు సంరక్షణ ప్రతిఒక్కరికి బాధ్యత అన్న విషయాన్ని మర్చిపోకూడదని ఆయన సూచించారు. అదేవిధంగా రాజంపేట, రైల్వేకోడూరు ఎడిలు కూడా జంతు సంరక్షణ గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో భాగంగా అక్కడికి వచ్చినటువంటి పాడి రైతులకు డివార్మింగ్, మినరల్ మిక్షర్ ప్యాకెట్లు ఉచితంగా అందజేయడం జరిగింది. తదుపరి డాక్టర్ ఆరిఫ్ జంతు సంక్షరణ కోసం పాటుపడుతున్న కోడూరు, చిట్వేలి, ఎడి సురేష్‌రాజు, కెడి ప్రసాద్‌లతో పాటు జిల్లా కలెక్టర్ నుంచి అవార్డు గ్రహితలైన డాక్టర్ భువనేశ్వరి, జేవిఒ వరదయ్యలను శాలువాతో సత్కరించి పూల మొక్కలను జ్ఞాపికగా అందించారు. ఈ కార్యక్రమంలో జెర్సీ మేనేజర్ పవన్, గోపాలమిత్రలు వెంకటసుబ్బయ్య, నరసింహులు, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో ఘనంగా గాంధీ వర్ధంతి వేడుకలు

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

రాజంపేట పట్టణంలో సోమవారం మహాత్మాగాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మేడా భవన్‌లో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే చిన్నచావిడి వీధిలోని గాంధీ విగ్రహానికి మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సనిశెట్టి మురళి, చలపతి స్వీట్స్ నరసింహ, పబ్బిశెట్టి సుబ్రమణ్యం, బొగ్గరపు రాజేష్, నటకల రామక్రిష్ణ, కౌన్సిలర్ సనిశెట్టి నవీన్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ మర్రి రవి, మరో కౌన్సిలర్ డొంకా సూరి తదితరులు పాల్గొన్నారు.

అంతర్‌జిల్లా చైన్ స్నాచింగ్ ముఠా గుట్టురట్టు

పాతనేరస్తుడి అరెస్టు : పరారీలో మరో నిందితుడు

మదనపల్లెక్రైం, జనవరి 30 ప్రభాతవార్త :

మహిళలను ఏమార్చి మభ్యపెట్టి మెడలోని బంగారు గొలుసులను చోరీచేసే అంతర్‌జిల్లా చైన్‌స్నాచింగ్ ముఠా గుట్టును నిమ్మనపల్లె పోలీసులు రట్టు చేశారు. ఈకేసులో ఓ పాత నేరస్తుడిని అరెస్టు చేసి అతని నుంచి 82 గ్రాముల బరువున్న మూడు బంగారు గొలుసులను స్వాధీనం చేసుకొన్నట్లు మదనపల్లె రూరల్ సిఐ శివాంజనేయులు చెప్పారు. సోమవారం మదనపల్లె రూరల్ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. సిఐ కథనం మేరకు అనంతపురంజిల్లా గుంతకల్లు పట్టణంలోని గంగానగర్‌కాలనీకి చెందిన సయ్యద్‌ముస్లిమ్(33) అదే ప్రాంతానికి చెందిన షేక్ అబ్బాస్ అలియాస్ కసాయిలు స్నేహితులు ఈ నేపత్యంలో నిందితులు కూలిపనులు చేస్తుండేవారు. విలాసాలు, వ్యవసనాలకు బానిసై చైన్‌స్నాచింగ్ నేరాలను వృత్తిగా ఎంచుకొన్నారు. ముఖ్యంగా ఇద్దరూ కలసి ద్విచక్రవాహనంలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలకు టార్గెట్ చేసేవారు. ముఖ్యంగా వారిని పలుకరిస్తూ బంధువుల చిరునామా, స్నేహితులు ఇంటి అడ్రస్, అంగడిలోసరుకుల కొనుగోలు చేసి ఇతర వివారలు అడుతున్నట్లు నటించేవారు. అయితే ఒకరు మహిళలను ఏమార్చే పనిలో ఉండగా ఇంకొక్కరు ద్విచక్రవాహానాన్ని స్టార్ట్ చేసి రెడిగా ఉండేవాడు. ఈ రకంగా పతకం ప్రకారం చైన్‌స్నాచింగ్ నేరాలు చేస్తుండేవాడు. 2022 మార్చిలో మదనపల్లె పట్టణంలోని చంద్రాకాలనీలో ఉన్న చిల్లర అంగడి వద్దకు వెళ్ళారు. అక్కడ తినుబండారాలు కొనుగోలు చేసి మహిళను మభ్యపెట్టి మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసు చోరీ చేశారు. 2021ఫిబ్రవరిలో నిమ్మనపల్లె మండలం ఎగువమాచిరెడ్డిగారిపల్లెలో ఉన్న అంగడికి వెళ్ళారు. వస్తువులు కొనుగోలుచేసినట్లు నటించి మహిళ మెడలోని 25 గ్రాముల బంగారు గొలుసు చోరీచేశారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల నిమ్మనపల్లె మండలం కొమ్మిరెడ్డిగారిపల్లె సమీపంలో ఓ మహిళ మెడలోని బంగారు గొలుసు చోరీ చేసేందుకు ప్రయత్నించగా అక్కడే వాహన తనిఖీలు నిర్వహభిస్తున్న పోలీసులు దాడులు నిర్వహించారు. ఇందులో ముస్లిమ్ పట్టుబడగా, అబ్బాస్ పారిపోయాడు. అనంతరం నిందితున్ని స్టేషన్‌కు తీసుకొచ్చి వివచారించడగా ముఠా గుట్టు రట్టుయింది. ఈకేసులో సోమవారం ముస్లిమ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించి అతని నుంచి మూడు బంగారు గొలుసులు, దిచక్రవాహానాన్ని స్వాధీనం చేసుకొన్నారు. కాగా పరారీలో ఉన్న అబ్బాస్ కోసం ప్రత్యేక టీమ్‌లు ఏర్పాటు చేసి గాలిస్తున్నారు.చైన్‌స్నాచింగ్ కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు సిఐ పేర్కొన్నారు. కేసు చేదనకు కృషి చేసిన సిబ్బందిని సిఐ అభినందించారు. కార్యక్రమంలో నిమ్మనపల్లె ఎస్ఐపాతిమా పాల్గొన్నారు.

యనమల శ్రీనివాస్ యాదవ్ సేవలు అభినందనీయం

పోరుమామిళ్ళ రూరల్, జనవరి 30ప్రభాతవార్త:

చిన్న వయస్సులో శ్రీ జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ట్ జాతీయ అధ్యక్షులు యనమల శ్రీనివాస్ యాదవ్ సేవలు అభినందనీయమని సినీనటి కరాటి కళ్యాణి పేర్కొన్నారు. పోరుమామిళ్ళ యనమల శ్రీనివాస్ యాదవ్ స్వగృహంలో ఆయనను సోమవారం సత్కరించారు. తెలుగు రాష్ట్రాలలో శ్రీ జ్ఞాన సరస్వతిదేవి చారిటబుల్ ట్రస్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు తాను చూసి సమాజ సేవకులకు తమ సపోర్ట్ ఎప్పుడు ఉంటుందని ఆమె అన్నారు.

జాతీయ స్థాయిలో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

రాజంపేట అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో ఐఐటి, ఎన్ఐటి యూనివర్శిటీలతో పోటీపడి ప్రతిభ చాటారు. కళాశాలలో జరిగిన స్వయం నేషనల్ ప్రోగ్రాం ఆన్ టెక్నికల్ ఎన్‌హ్యాండ్స్ అండ్ లెర్నింగ్ పరీక్షలో జాతీయ స్థాయి యూనివర్శిటీలతో పోటీ పడి 37వ స్థానం సొంతం చేసుకొంది. ఈ మేరకు చెన్నై ఐఐటిలో జరిగిన సౌత్‌ఇండియా స్పోక్ సమావేశంలో కళాశాల ఎస్‌పిఒసి ఎన్.కిషోర్‌కుమార్ అవార్డును అందుకొన్నారు. ఈ అవార్డు సాధించినందుకు అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి ప్రతిభచాటినవారిని ప్రత్యేకంగా అభినందించారు.

అహింసావాదంతో ఎంతటి లక్ష్యమైనా సాధించవచ్చు

– డా॥ మీనాక్షి రెడ్డి

బద్వేలు అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త :

అహింసావాదంతో ఎంతటి లక్ష్యమైనా సాధించవచ్చని నిరూపించిన వలసవాదుల చెర నుండి భారత దేశ విముక్తి కల్పించిన మహనీయుడు జాతిపిత మహాత్మా గాంధీజీ అని బద్వేలు విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డా॥ మీనాక్షి రెడ్డి అన్నారు. సోమవారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి ఆంగ్లేయుల పాలన నుండి అహింసావాదంతో స్వాతంత్ర్యం సంపాదించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్